292) శ్రీ

ప|| ఉదయాద్రి తెలుపాయె నుండు రాజు కొలు వీడె। అద నెఱిగి రాడాయె నమ్మ నా విభుడు ||

చ|| చన్నులపై ముత్యాల సరులెల్ల జల్లనాయె। కన్నులకు గప్పాదవె గాంత నా కిపుడు।
కనె కలువల జాతి కనుమోడ్చినది మీద। వెన్నెల వేసంగి మొగ్గ వికసించె గదవె ||

చ|| పువ్వుల లోపలి కురులు బుగులు కొనగా నెఱసె। దవ్వుల దుమ్మెదగములు తరమి డాయగను।
రవ్వసేయ శుక పికము రాయడి కోర్వగ రాదు। అవ్వలనెవ్వతె పసల కలరున్నవాడో ||

చ|| పన్నీట జలక మార్చి పచ్చకప్రము మెత్తి। చెన్ను గంగొప్పున విరులు చెరువందురిమి।
ఎన్నంగల తిరువేంకటేశుం డిదె ననుంగూడి। కన్నుల మనసునుం దనియం గరుణించెం గదవే ||